## ప్రశ్న:

### “అపొస్తులుల మాదిరి ఎప్పుడు బద్ధులనుగా చేస్తుంది?”

## జవాబు:

దైవ నమూనా అనే అంశాన్ని గూర్చి, తరచుగా ఎదురయ్యే ప్రశ్న ఏమంటే, “అపొస్తలుల మాదిరి ఎప్పుడు బద్ధులనుగా చేస్తుంది?” – అనేది. తీర్పు దినంవరకు ప్రభువు యొక్క అపొస్తలులు దేనిని విప్పుతారో అది విప్పబడియుంటుంది; లేక వారు దేనిని బంధించి యుంచుతారో అది బంధింపబడియుంటుంది (మత్తయి 16:19; 18:18). దేవాలయములో (అపొ. 2:46), పాఠశాలలో (అపొ. 19:9), యిండ్లలో (అపొ. 5:42), నదీ తీరంలో (అపొ. 16:13), అపొస్తలులు ఉపదేశించడాన్ని ఒకడు గమనించినప్పుడు, “ఏ ఉదాహరణ తన్ను బద్ధునిగా చేస్తుంది?” అనే ప్రశ్న అతడు అడుగవలసిన పని లేదు. ఈలాటి ఏ స్థలంలోనైనా మనం ఉపదేశింపవచ్చు.

తన చిత్తాన్ని (గూర్చి మనం నేర్చుకోవాలని) మనం తెలిసి కొనడానికిగాను పఠించుడని దేవుడు మనలను కోరుతున్నాడు (1 తిమోతి 4:13; ఎఫెసీ. 5:17). కొన్ని విషయాలలో, ఏది సరియైనదో అనే విషయమై మనకు మనమే విమర్శ చేసికోవాలి (లూకా 12:57). అయినా, దైవికమైన సూత్రం అందులో జతకూడినట్లయితే, అప్పుడు మాత్రమే అపొస్తలుల మాదిరి బద్ధులనుగా చేస్తుంది.

“నియమం” అనునది ఒక చట్టం లేక క్రియకు ప్రమాణమని భావించవచ్చు. “మూల పాఠాలను (సూత్రాలను)” గురించి లేఖనాలు చెబుతున్నాయి (హెబ్రీ. 5:12; 6:1ని చూడు). విశ్వసనీయమైన “పద్ధతి చొప్పున” లేక “ప్రమాణం చొప్పున” నడువవలెనని మనము ఆజ్ఞాపింపబడితిమి (గలతీ. 6:16; ఫిలిప్పీ. 3:16).

అపొ. 2:38, 41, 42లో నిర్దిష్టమైన మొదటి సూత్రాలను, సంపూర్ణమైన నియమాన్ని చదువుతాం. అంటే, క్రీస్తులోనికి వచ్చుటకైన సూత్రాలు, క్రీస్తునందు కొనసాగుటకైన సూత్రాలు విశదపరచబడ్డాయి. దేవుని వాక్యములో దీనికి బదులుగా ఏదియు యివ్వబడ లేదు గనుక ఈ నమూనా మనలను బద్ధులనుగా చేస్తోంది.

అపొ. 2:44లో, ఆది సంఘంలో అందరికి ఉమ్మడిగా ఉన్న సొత్తును సమష్టిగా పంచుకొనడాన్ని గూర్చి చదువుతాం – ఈ ఉదాహరణ మనలను బద్ధులనుగా చేస్తుందా? లేదు, ఎందుకంటే, ఒకని సొంత వస్తువులు సంపూర్ణంగా సమర్పించడమనేది ఒకని

యిష్టం మీదనే ఆధారపడియుంటుందని అపొ. 5:4 విశదీకరిస్తుంది.

అపొ. 6లో, సంఘం పరిచర్యకొరకు ఏడుగురు మనుష్యులను ఏర్పరచుకొనినప్పుడు, అపొస్తలులు సహితం వారిని ఎన్నుకొన తలంచలేదు. సంఘమే ఆ మనుష్యులను ఎన్నిక చేసికోవాలనేది అపొస్తలుల మాదిరియైయుంది (అపొ. 6:3). ప్రతి స్థానిక సంఘం పట్లను స్వయం పరిపాలన కలిగియుండడమే ఉదాహరణలుగా మనం క్రొత్త నిబంధన యంతటిలో కనుగొంటున్నందున, ఈ అపొస్తలుల మాదిరి మనలను బద్ధులనుగా చేస్తుంది. లేఖనాల్లో ఈ మాదిరి తప్ప వేరొకటి లేని కారణాన యిక గత్యంతరం లేదు.

అపొ. 8:9–24లో, దోషంలో పడిన బిడ్డ తిరిగి దేవుని దయకు ఎలా రావలెనో, ఆ చట్టాన్ని గూర్చి మనం చదువుతాం. మారుమనస్సు పొంది, ప్రార్థించాలి అనే వాటికంటే యితర పద్ధతులను గూర్చి మనం చదువగలిగినట్లయితే, అప్పుడు – అపొ. 8లోని ఉదాహరణ మనలను బద్ధులనుగా చేస్తుంది అని చెప్పలేం. అయితే, లేఖనాల్లో వేరే ఏ విధమైన మార్గం కూడా యివ్వబడలేదు (గనుక అది నేడు వర్తిస్తుంది).

అపొ. 11:22లో, సువార్త ప్రకటించే వానిని పంపడంలో, ఒక స్థానిక సంఘం మరొక స్థానిక సంఘంతో సహకరించుకోవచ్చునన్నట్టు మనం చూస్తున్నాం. ఈ సూత్రం అపార్థం చేయబడవచ్చు. ఇతర స్థానిక సంఘాల మీద ఆధారపడేలా, సహాయం పొందే స్థానిక సంఘము బలహీనపరచబడుతుందని ఒకడు చెప్పవచ్చు. లేదా, పంపే స్థానిక సంఘము అతి ప్రాధాన్యత కలదైనట్టు చూప ప్రయత్నించుకొంటుంది అని ఒకడు అనవచ్చు. నరమాత్రులు ఏమనదలచుకున్నా సరే, తన సొంత పనిలో ఒక స్థానిక సంఘం మరొక స్థానిక సంఘానికి సహాయం చేయవచ్చునని అపొస్తలుల మాదిరి యింకను సరియైనదిగనే ఉంటుంది. అయినా, ఈ ఉదాహరణ మనలను బద్ధులనుగా చేస్తుందనే నిర్ణయానికి ఒకడు రావచ్చునా? అంటే, స్థానిక సంఘంలో క్షేమాభివృద్ధి జరిగేది ఈ విధంగానేనా? కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే, ఎఫెసీ. 4:16 యిలా అంటుంది: "... ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసి కొనుచున్నది." అయినా, క్రొత్త నిబంధనలో ఈ మాదిరి అనుమతించబడింది.

అపొ. 11 మరొక ఉదాహరణనిస్తుంది. ఇక్కడ సహోదరుల గుంపు ఆర్థిక సహాయాన్ని వేరొక స్థానిక సంఘానికి లేక స్థానిక సంఘాలకు పంపడం. ఈ విషయంలో ఒకడు ఏమని వాదించ వచ్చునంటే (1) అది కేవలం అత్యవసర పరిస్థితుల్లోనే, (2) సహాయం సహోదరులకు మాత్రమే, (3) ఆ సహాయంలో ఏ కొంచెం కూడా సంబంధంలేని వారియొద్దకు వెళ్లకూడదు, (4) సహోదరుల చేతుల్లోకే అది వెళ్లాలి. ఈలాటి రీజనింగ్ విషయాన్ని బహు దూరం చేస్తుంది. ఒక స్థానిక సంఘం మరొక స్థానిక సంఘానికి ద్రవ్య సహాయాన్ని పంపడం ఆ స్థానిక సంఘం యొక్క స్వయం పరిపాలనను లయపరచడమే ఔతుందని వాదించడం, అంతియొకయలోని స్థానిక సంఘం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయిందని వాదించడమే ఔతుంది. స్పాన్సర్స్ తప్పు అనడం, యూదయలోని పెద్దలు తప్పు చేశారని చెప్పడమే ఔతుంది. వారికున్న ఆధారానికి మించిన

సహాయ కార్యక్రమానికి వారు స్పాన్సర్స్‌గా ఉన్నారు. స్పాన్సర్స్ అంటే, "పనికి పూనుకున్న వాడు, లేక ఇతరులకు లేక వారి వస్తువులకు బాధ్యతను స్వీకరించినవాడు, లేక బాధ్యత అప్పగింపబడినవాడని" నిఘంటువు యొక్క అర్ధమైయుంది.

కార్యగ్రంథం గుండా మనం వెళ్లుతున్నప్పుడు, స్థానిక సంఘము సువార్తికులను పంపినట్టును, వారి రిపోర్టును స్వీకరించినట్టును 13, 14 అధ్యాయాలలో మనం చూస్తాం. మిషినెరీ సొసైటీని గూర్చిన ఏ మాదిరి క్రొత్త నిబంధనలో లేనందున, స్థానిక సంఘమే దేవుని మిషినెరీ సొసైటీగా ఉన్న అపొస్తలుల మాదిరికి మనం బద్ధులమై యుంటాం. అపొ. 14:23లో, ప్రతి స్థానిక సంఘంలో పెద్దలు బహువచనమందు ఉన్నట్టు బైబిల్లో కన్పిస్తుంది. దీనికి వేరు విధంగా ఉన్నట్టు లేఖనాల్లో ఎక్కడా కన్పించ లేదు, గనుక ఆ ఉదాహరణకు మనం కట్టుబడినవారమై యుండాలి.

అపొ. 18:3 ద్వారా పౌలు తన పోషణకొరకు డేరాలు కుట్టేవాడని తెలుసు కొంటాం. ఇది బద్ధులనుగా చేయుటకు తగిన ఉదాహరణేనా? ఒకడు ఎవడైనా వడ్రంగి కాగలడా? సంఘముచే పోషించు సువార్తికుడుగా ఎవడైనా కాగలడా? ఖచ్చితంగా సువార్తికులు కూడా ఈ విషయంలో స్వంత అభిప్రాయం కలిగియుండ వచ్చునని లేఖనాలు తెలుపుతున్నాయి (1 కొరింథీ. 9:11–14; 2 కొరింథీ. 11:8). డేరాలు కుట్టడం అనే అపొస్తలుని మాదిరి అవశ్య పాలనీయం కాదు.

అపొ. 20:7–9లో, ప్రభువు దినాన రొట్టె విరిచే దానికొరకు మూడవ అంతస్తులో రాత్రివేళ కూడిక జరిగినట్టు మనం నేర్చుకుంటాం. రాత్రివేళనే కూడాలనే సూత్రం అందులో యిమిడి ఉందా? ... మూడవ అంతస్థులోనే కూడాలా? ... ప్రభువు దినానా? ఇతర లేఖన భాగాలు వారంలో ఆ దినమే ప్రాముఖ్యమైయున్నట్టు సూచిస్తున్నాయి (హెబ్రీ. 10:25; ప్రకటన 1:10).

ఆయన క్రొత్త నిబంధనలో దైవ సూత్రాలకును జరిగిన సంభవాలకును మధ్య వ్యత్యాసాన్ని మనం నేర్చుకోవాలని (లేక ఎరగాలని) దేవుడు కోరుచున్నాడు.